


దిన పత్రిక
# తొలి సమయం
వాస్తవమే గమ్యం.. గమనం...

సంపుటి : 02 సంచిక : 165 బుధవారం 18-06-2025 | ఎడిటర్ : వేముల అయోధ్య రాములు | పేజీలు : 4 | వెల : 5 రూ/..

## నేటి నుంచి టెట్ పరీక్షలు



**హైదరాబాద్, జూన్ 17:** పాఠశాల విద్యాశాఖ నిర్వహించే ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్)లు నేటి నుంచి ప్రారంభం కానున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా 15 జిల్లాల్లో 66 కేంద్రాల్లో ఈ పరీక్షలు నిర్వహిస్తున్నామని, అన్ని ఏర్పాట్లు పూర్తచే శామని టీజీటెట్ చైర్‌పర్సన్, పాఠశాల విద్యాశాఖ సంచాలకులు నవీన్ నికోలస్ తెలిపారు. పరీక్షకు మొత్తం 1,83,653 మంది దరఖాస్తు చేసుకోగా వీరిలో పేపర్-1 కోసం 63,261, పేపర్-2 కోసం 1,20,392 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఉపాధ్యాయ అర్హత పరీక్షను ప్రతి ఏటా రెండుసార్లు నిర్వహిస్తుండగా.. ఈ ఏడాదికి సంబంధించి ఇది మొదటి పరీక్ష కానుంది.

# యుద్ధంలోకి అమెరికా

- ఖమేనీ ఎక్కడ దాక్కున్నారో మాకు పక్కాగా తెలుసు: ట్రంప్
- ప్రస్తుతానికి హతమార్చం.. ఇరాన్ లొంగిపోవాలి
- ఆ దేశం వద్ద అణ్వాయుధం అనేది ఉండకూడదు
- సమస్యకు నిజమైన ముగింపు కోరుకుంటున్నాం
- టెహ్రాన్‌ను అక్కడి పౌరులు తక్షణం వీడి వెళ్లిపోవాలి
- ట్రంప్ హెచ్చరికలు.. జీ7నుంచి అర్ధంతరంగా అమెరికాకు
- తాను తిరిగి వెళుతున్నది కాల్పుల విరమణ ఒప్పందం కోసం కాదని.. విషయం అంతకంటే పెద్దదని స్పష్టీకరణ
- ఈశాన్య సిరియా నుంచి అమెరికా బలగాల తరలింపు!
- డీగో గార్షియాలో ఇప్పటికే అమెరికా బీ2 స్టెల్త్ బాంబర్లు





**టెహ్రాన్, టెల్‌అవీవ్, జూన్ 17:** పతాకస్థాయికి చేరిన ఇరాన్-ఇజ్రాయెల్ యుద్ధంలో.. అమెరికా కూడా జోక్యం చేసుకోనుందా? ఇజ్రాయెల్‌కు తోడుగా యుద్ధరంగంలోకి దిగనుందా? గడిచిన 24 గంటలుగా శరవేగంగా జరుగుతున్న పరిణామాలను చూస్తుంటే ఈ ప్రశ్నలకు అవుననే సమాధానమే వస్తోంది. ఎన్నిసార్లు హెచ్చరించినా తమతో అణు ఒప్పందం కుదుర్చుకోలేదన్న కోపంతో ఇరాన్‌పై రగిలిపోతున్న అమెరికా అధ్యక్షుడు ట్రంప్.. "ఇరాన్ అణ్వాయుధాన్ని కలిగి ఉండకూడదు. ఈ విషయాన్ని నేను పదే పదే చెబుతున్నాను. టెహ్రాన్ ప్రజలంతా తక్షణమే ఆ నగరాన్ని వీడి వెళ్లిపోండి" అని హెచ్చరిస్తూ సోమవారం తన సొంత సామాజిక మాధ్యమమైన 'ట్రూత్ సోషల్'లో ఒక పోస్టు పెట్టారు. అనంతరం.. కెనడాలో జరుగుతున్న జీ7 సమావేశాన్ని వీడి అర్ధంతరంగా అమెరికాకు పయనమయ్యారు. జాతీయ భద్రతా సలహాదారులతో సమావేశం నిర్వహించడానికి 'సిచ్యువేషన్ రూమ్'ను సిద్ధం చేయాలని శ్వేతసౌధం వర్గాలను ఆదేశించారు. "సుప్రీం లీడర్‌గా చెప్పుకొంటున్న సదరు నేత ఎక్కడ దాక్కున్నాడో మాకు పక్కాగా తెలుసు. ఆయన్ను లక్ష్యంగా చేసుకుని దాడి చేయడం మాకు చాలా సులువు. కానీ, అక్కడ ఆయన క్షేమంగానే ఉన్నారు. ఆయన్ను మేం చంపం.. కనీసం ప్రస్తుతానికి!" అని మంగళవారం మరో పోస్టు పెట్టారు. పౌరులపైన, అమెరికా సైనికులపైన క్షిపణి దాడులను తాము సహించబోమని.. తమ సహనం నశిస్తోందని అందులో పేర్కొన్నారు. ఇరాన్ బేషరతుగా లొంగిపోవాలని హెచ్చరిస్తూ మరో పోస్టు పెట్టారు. ఇరాన్ గగనతలం మొత్తం పూర్తిగా తమ నియంత్రణలో ఉందని హెచ్చరించారు. "ఇరాన్ వద్ద మంచి స్కై ట్రాకర్లు, ఇతర రక్షణ పరికరాలు ఉండొచ్చు. కానీ, వాటికి మా పరికరాలతో పోలికే లేదు" అని పేర్కొన్నారు. ఇదిలా ఉండగా.. ఈశాన్య సిరియాలో ఉన్న రెండు బేస్‌ల నుంచి అమెరికా బలగాలు వైదొలగాయి. ఆ బలగాలను ఎక్కడికి తరలించిందీ తెలియట్లేదు. ఇంకోవైపు.. అమెరికా నౌకాదళం తన సూపర్ క్యారియర్ (విమాన వాహక నౌక) యూఎస్ఎస్ నిమిట్జ్‌ను దక్షిణ చైనా సముద్రం నుంచి మధ్యప్రాచ్యం దిశగా.. వాయుసేనకు చెందిన 21 రీఫ్యూయెలింగ్ ట్యాంకర్లను (కేసీ-135 ఆర్, కేసీ-46ఏ) అమెరికా నుంచి యూర్‌పకు పంపుతున్నట్టు 'ద వార్‌జోన్' వార్తాసంస్థ ఒక కథనాన్ని ప్రచురించింది. మరోవైపు.. మధ్య టెహ్రాన్‌లో 3.3 లక్షల మంది ఉండే ఒక ప్రాంతాన్ని తక్షణమే ఖాళీ చేయాలని ఇజ్రాయెల్ సైన్యం హెచ్చరిక జారీ చేసింది.

**బీ 2 బాంబర్ల మోహరింపు..**

టంప్ అమెరికా అధ్యక్ష పగ్గాలు చేపట్టాక ఇరాన్ అణు కార్యక్రమంపై దృష్టి సారించి ఈ ఏడాది మార్చిలోనే.. ఆరు బీ2 స్టెల్త్ బాంబర్లను హిందూ మహాసముద్రంలోని డీగో గార్షియా దీవిలో మోహరించారు. మే నెలలో బీ 52 బాంబర్లను కూడా అక్కడికి తరలించారు.

## ఇంజనీర్లు కడితే బ్యారేజీలు దెబ్బతినేవి కాదు

**కేసీఆర్ ఇంజనీర్ అవతారమెత్తడం వల్లే కొరగాకుండాపోయిన కాళేశ్వరం**

**కాంగ్రెస్ హయాంలో కట్టిన ఏ ప్రాజెక్టూ దెబ్బతినలేదు: డిప్యూటీ సీఎం భట్టి**



**భూపాలపల్లి, జూన్ 17:** కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలను ఇంజనీర్ల సూచనల మేరకు నిర్మించి ఉంటే దెబ్బతినేవి కాదని, కేసీఆర్ ఇంజనీర్ అవతారమెత్తి తప్పుడు పద్ధతుల్లో కట్టడం వల్లే లక్ష కోట్లు ఖర్చు చేసినాఆ ప్రాజెక్టు ఎందుకూ కొరగాకుండా పోయిందని ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క విమర్శించారు. భూపాలపల్లి జిల్లా చెన్నాపూర్ వద్ద నిర్మించిన 33/11 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్‌ను భట్టి ప్రారంభించారు. అనంతరం జిల్లా కేంద్రంలో ఏర్పాటుచేసిన బహిరంగ సభ వేదిక వద్ద మంజూర్‌నగర్, నవాబుపేట, ధర్మారావుపేటలో రూ. 7.30 కోట్లతో నిర్మించ తలపెట్టిన విద్యుత్ సబ్ స్టేషన్లకు మంత్రి శ్రీధర్‌బాబుతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సభలో భట్టి మాట్లాడుతూ కాంగ్రెస్ హయాంలో నిర్మించిన శ్రీరాం సాగర్, ఎల్లంపల్లి, జూరాల, నాగర్జున సాగర్ వంటి ప్రాజెక్టులు నేటికీ చెక్కుచెదరకుండా లక్షలాది ఎకరాలకు సాగునీరు అందిస్తున్నాయన్నారు. కానీ కేసీఆర్ ప్రభుత్వం సరైన ఇంజనీరింగ్ పద్ధతులను అనుసరించకపోవటంతో లక్ష కోట్లు గోదాట్లో పోసినట్లయిందని విమర్శించారు.

## ఢిల్లీకి సీఎం రేవంత్.!

**ఇంగ్లండ్ మాజీ ప్రధాని టోనిబ్లెయిర్‌తో భేటీ**



**హైదరాబాద్, జూన్ 17:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరోసారి ఢిల్లీ వెళ్లనున్నారు. రేపు, ఎల్లుండి రెండ్రోజులపాటు అక్కడే ఉండనున్నట్టు సమాచారం. పెట్టుబడులకు సంబంధించి కీలక భేటీలో పాల్గొంటారని తెలిసింది. అలాగే పార్టీ అ?ధిష్టానాన్ని, పలువురు కేంద్ర మంత్రులను కలవనున్నారు. ఇంగ్లండ్ మాజీ ప్రధాని టోనిబ్లెయిర్‌తో సీఎం రేవంత్ సమావేశం కానున్నట్టు సమాచారం. టోనీబ్లెయిర్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ గ్లోబల్ చేంజ్ (టీబీఐ)అనే ఎన్‌జీవోను బ్లెయిర్ నడిపిస్తున్నారు. ఇది అనేక దేశాల్లో పనిచేస్తోంది. ఈ క్రమంలో ఆయనతో భేటీ అయి పలు విషయాలపై చర్చించనున్నారు. కాగా ఏపీ టీడీపీ మంత్రి లోకేశ్ కూడా టోనిబ్లెయిర్‌తో సమావేశమవనున్నట్టు తెలిసింది.

## మోదీ ఎందుకు రాజీనామా చేయలేదు

**బీజేపీ నేతలకు కర్ణాటక సీఎం సిద్ధరామయ్య ప్రశ్న**



**బెంగళూరు, జూన్ 17:** గుజరాత్‌లో 2002లో జరిగిన హత్యాకాండలో అన్ని మతాలకు చెందిన రెండు వేలమంది అమాయకులు ప్రాణాలు కోల్పోతే అప్పుడు ముఖ్యమంత్రిగా ఉన్న నరేంద్ర మోదీ ఎందుకు రాజీనామా చేయలేదని కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ప్రశ్నించారు. ఆర్‌సీబీ విజయోత్సవాల సమయంలో చిన్నస్వామి స్టేడియం వద్ద జరిగిన తొక్కిసలాటకు నైతిక బాధ్యత వహిస్తూ సీఎం, ఉపముఖ్యమంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ బీజేపీ ఆందోళనలు చేయడంపై ఆయన మండిపడ్డారు. బెంగళూరులో మంగళవారం మీడియాతో మాట్లాడుతూ... అప్పట్లో బీజేపీ అగ్రనేత, ప్రధాని అటల్ బిహారీ వాజపేయి సీఎం పదవికి రాజీనామా చేయాలని మోదీకి సూచించారని, అయినా మోదీ పాటించలేదని పేర్కొన్నారు.

## పోలీసింగ్‌లో తెలంగాణ టాప్

**డ్రగ్స్, సైబర్ నేరాలకట్టడికి పటిష్ఠ చర్యలు: డీజీపీ జితేందర్**



**వికారాబాద్, జూన్ 17:** ప్రజలకు ఉత్తమ సేవలు అందించడంలో తెలంగాణ పోలీసు విభాగం దేశంలోనే మొదటి స్థానంలో ఉందని డీజీపీ డాక్టర్ జితేందర్ అన్నారు. మాదకద్రవ్యాల నిరోధానికి పటిష్ఠ చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఈ కేసుల్లో నిందితులు ఎంతటి వారైనా వదిలిపెట్టడం లేదని, విదేశాల నుంచి కూడా అరెస్టు చేసి తీసుకొస్తున్నామన్నారు. గత ఏడాది 30 వేల కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. మాదకద్రవ్యాల నియంత్రణలో కూడా తెలంగాణ రాష్ట్రం దేశంలోనే అగ్రస్థానంలో ఉందన్నారు. జిల్లాల పర్యటనలో భాగంగా మంగళవారం వికారాబాద్ జిల్లా పోలీసు కేంద్ర కార్యాలయానికి వచ్చిన డీజీపీ.. విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సైబర్ నేరాల కేసుల్లో గత ఏడాది రూ. 185 కోట్లను బాధితులకు ఇప్పించగా, ఇటీవల జరిగిన జాతీయ లోక్ అదాలత్‌లో రూ. 50 కోట్లు ఇప్పించామని తెలిపారు.

# ఫోన్ ట్యాపింగ్‌లో సంచలనం

**- 400 నుంచి 600 మంది ఫోన్లు ట్యాపింగ్...**

**- బాధితులు ఫిర్యాదులు వెలుగులోకి రావడంతో లోతుగా విచారణ**




**హైద్రాబాద్, జూన్ 17 :** తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ విచారణను వేగం పెంచారు. బీఆర్ఎస్ హయాంలో దాదాపు 400 నుంచి 600 మంది ప్రముఖులు, ప్రజాప్రతినిధుల ఫోన్‌లను ట్యాపింగ్ చేసినట్లు వెలుగులోకి రావడంతో బాధితుల నుంచి అధికారులు వాంగ్మూలాలు సేకరిస్తున్నారు. దీంట్లో భాగంగానే ఇవాళ (మంగళవారం) ఉదయం కాంగ్రెస్ ముఖ్య నేతలు ఒక్కొక్కరుగా విచారణకు హాజరయ్యారు. జూబ్లీహిల్స్ పీఎస్‌లోని సిట్ కార్యాలయానికి టీపీసీసీ చీఫ్, ఎమ్మెల్సీ మహేశ్‌కుమార్ గౌడ్ చేరుకున్నారు. సిట్ ఎదుట ఆయన తన స్టేట్‌మెంట్ ఇస్తున్నారు. అలాగే ఫోన్ ట్యాపింగ్ కేసులో వాంగ్మూలం ఇచ్చేందుకు లిఎంపీ అనిల్‌కుమార్ యాదవ్, గద్వాల జెడ్పీ మాజీ చైర్‌పర్సన్, కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జీ సరిత హాజరయ్యారు. వారి స్టేట్‌మెంట్‌ను అధికారులు రికార్డ్ చేస్తున్నారు. ఈ కేసులో సాక్షులు, బాధితుల వాంగ్మూలాలే కీలకంగా మారనున్నట్లు తెలుస్తోంది.

**కాంగ్రెస్ శ్రేణుల హడావుడి.. స్వల్ప తోపులాట..**

కాంగ్రెస్ నేతలు సిట్ విచారణకు హాజరైన నేపథ్యంలో జూబ్లీహిల్స్ పీఎస్ వద్దకు కాంగ్రెస్ శ్రేణులు భారీగా తరలివచ్చారు. పీఎస్‌లోనికి వెళ్లేందుకు యత్నించగా పోలీసులు అడ్డుకుని వారిని బయటకు పంపించివేశారు. ఈ క్రమంలో స్వల్ప తోపులాట జరిగింది. కాంగ్రెస్ శ్రేణుల హడావుడి నేపథ్యంలో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. బాధితుల స్టేట్‌మెంట్ తర్వాతే కీలక విచారణ..!ఈ కేసులో ప్రధాన నిందితుడు ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్‌రావు, మరో నిందితుడు రాధాకిషన్‌రావులు ఇవాళ మరోసారి సిట్ ఎదుట విచారణకు హాజరు కానున్నారు. రేపు ప్రణీత్‌రావును విచారించనున్నారు. బాధితుల జాబితాలో ఉన్న కాంగ్రెస్ నేతల వాంగ్ములాల అనంతరం నిందితులను విచారణ చేయనున్నట్లు సమాచారం. బాధితుల స్టేట్‌మెంట్ ఆధారంగా నిందితుల వాంగ్మూలం రికార్డు చేయనున్నట్లు సమాచారం. దీంతో కేసు ఒక కొలిక్కి వచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

# యోగా ప్రపంచ ఐక్యతా స్ఫూర్తిని ప్రతిబింబిస్తుంది: ప్రధాని మోదీ



**న్యూఢిల్లీ జూన్, 17 :** యోగా అనేది కేవలం వ్యక్తిగత ఆరోగ్యం గురించి మాత్రమే కాకుండా, మానవత్వం, పర్యావరణ పరిరక్షణ, ప్రపంచ ఐక్యతా స్ఫూర్తిని నెలకొల్పడానికి కూడా తోడ్పడుతుందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. జూన్ 21వ తేదీన విశాఖపట్నంలో జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమంలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని ప్రధాని పిలుపునిచ్చారు. ఈ మేరకు యోగా దినోత్సవ సందేశంతో కూడిన లేఖను ప్రధాని విడుదల చేశారు. గ్రామీణ ప్రాంత ప్రజలు యోగా కార్యక్రమాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. చారిత్రాత్మక యోగా ప్రస్థానం విజయవంతంగా 10 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ ఏడాది అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని మరింత వైభవంగా నిర్వహించుకోబోతున్నాం. గత పదేళ్లుగా యోగా కేవలం భారతదేశంలోనే కాదు.. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రజలందరికీ చేరువై వారి జీవితాల్లో సానుకూల ప్రభావం చూపుతోంది. అది మనందరికీ గర్వకారణం. ఈ ఏడాది విశాఖపట్నం కేంద్రంగా జూన్ 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని 'యోగా.. ఒక భూమి.. ఒక ఆరోగ్యం..' అనే థీమ్‌తో జరుపుకోబోతున్నాం' అని ప్రధాని పేర్కొన్నారు. 'యోగా మన సంస్కృతిలో ఒక అంతర్భాగం. ఇది శరీరం, మనసు మధ్య సమతుల్యతను సాధించడంలో సహాయపడుతుంది. శారీరకంగా, మానసికంగా స్వావలంబన పొందిన పౌరులు దేశ నిర్మాణంలో మరింత కీలక పాత్ర పోషించగలరు. దేశవ్యాప్తంగా ప్రతి పంచాయతీ పరిధిలో జూన్ 21న జరగబోయే అంతర్జాతీయ యోగా దినోత్సవంలో వీలనంత ఎక్కువ మందిని భాగస్వామ్యం చేయాల'ని ప్రధాని మోదీ అకాంక్షించారు.

## కెనడాలో మోదీపై దాడికి ఖలిస్థానీల కుట్ర

**టొరంటో, జూన్ 17:** ప్రధాని మోదీ కెనడా పర్యటన సందర్భంగా ఖలిస్థానీ వేర్పాటువాదులు ఆకస్మిక దాడికి కుట్రపన్నారు. జీ7 సదస్సులో పాల్గొనేందుకు మోదీ మంగళవారం కెనడాకు చేరుకున్నారు. ఈ నేపథ్యంలో అల్బెర్టా రాష్ట్రంలోని కల్గరీ నగరంలో నిరసన తెలిపేందుకు ఖలిస్థానీ వేర్పాటువాదులు గుమి గూడారు. ఈ కార్యక్రమాన్ని మోదీకి వ్యతిరేకంగా 'ఆకస్మిక దాడి'గా వేర్పాటువాదులు అభివర్ణించుకున్నారు. ఈ సందర్భంగా హింసాత్మక నినాదాలు చేశారు. 'మోదీ రాజకీయాలను చంపేయండి(కిల్ మోదీ పాలిటిక్స్)' అంటూ కెనడా ప్రధాని మార్క్ కార్నీకి నిరసనకారులు పిలుపునిచ్చారు. అలాగే, 'భారత రాజకీయాలను చంపేయండి(కిల్ ఇండియా పాలిటిక్స్)' అంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు నిరసనకారులు పిలుపునిచ్చారు.

# మానుకోట మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్స్ (మాఫియా)




# నిలువు దోపిడీ

- చెల్లని రూపాయకు గీతలు ఎక్కువ అన్నట్లు గా జిల్లా కేంద్రం,

ముని్సపాలిటీ కేంద్రం లో అడుగు అడుగునా మల్టీస్పెషాలిటీ ఫ్లెక్సీల గజి బిజీ గందరగోళం

- అధికారుల నియంత్రణ పై పలు అనుమానాలు




**"మానుకోట జిల్లా కేంద్రంలో మెడికల్ మాఫియా రెచ్చిపోతోంది, మార్కెటింగ్ ఏజెంట్ పిఆర్ఓ వ్యవస్థ, మరియు లను ఏర్పాటు చేసుకొని మల్టీస్పెషల్టి హాస్పిటల్స్ పేరున పేద మధ్య తరగతి కుటుంబాల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని నిలువు దోపిడీ చేస్తున్నారు,పేరుకు మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్స్ అందులో బోర్డు పై పొందు పరిచిన డాక్టర్స్ కు బదులు ఎవరు వొస్తున్నారో! పట్టించుకునే నాదుడేలేడు, లక్షల రూపాయలు బిల్లులు వేస్తున్నారు, ట్రీట్ మెంట్ పూర్తి కాకముందే డబ్బులు గుంజేస్తున్నారు,చేతకాక పోతే చేతులు ఎత్తేస్తున్నారు"**

**తొలి సమయం మహబూబాబాద్ ప్రధాన ప్రతినిధి జూన్ 17:** మానుకోట జిల్లా కేంద్రంలో మెడికల్ మాఫియా రెచ్చిపోతోంది, మార్కెటింగ్ ఏజెంట్ పిఆర్ఓ వ్యవస్థ, ఆర్.ఎం.పి బ్రోకర్ వ్యవస్థలను ఏర్పాటు చేసుకొని మల్టీస్పెషల్టి హాస్పిటల్స్ పేరున పేద మధ్య తరగతి కుటుంబాల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని నిలువు దోపిడీ చేస్తున్నారు,పేరుకు మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్స్ అందులో బోర్డు పై పొందు పరిచిన డాక్టర్స్ కు బదులు ఎవరు వొస్తున్నారో! పట్టించుకునే నాదుడేలేడు, లక్షల రూపాయలు బిల్లులు వేస్తున్నారు, ట్రీట్ మెంట్ పూర్తి కాకముందే డబ్బులు గుంజేస్తున్నారు,చేతకాక పోతే చేతులు ఎత్తేస్తున్నారు జిల్లా కేంద్రంలోని నెహ్రూ సెంటర్ లో మరియు తొర్రూర్ బస్టాండ్ సెంటర్ లో ఇబ్బడి ముబ్బడిగా ఎం డి ఫిజీషియన్ పేరున ఫ్లెక్సీలు దర్శనమిస్తున్నాయి, చేంతాడంత క్వాలిఫికేషన్ తగిలించుకుంటున్నారు అయితే సిటీ కేంద్రంలో పలు హాస్పిటల్ బోర్డులపై ఒకే డాక్టర్ పేరుకలిగిన బోర్డులు పెట్టుకుంటున్నారు. అంటే పేరుకే బోర్డు కాని అందులో ఎవరు ట్రీట్మెంట్ చేస్తున్నారో!అనే పలు అనుమానాలకు తావిస్తోంది

### "ఉక్రెన్ ఎండి కి ఇండియన్ ఎండి కి తేడా లేకుండా మోసాలకు పాల్పడుతున్న మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్స్..

జిల్లా కేంద్రంలో ఉక్రెయిన్ రష్యాకు చెందిన విదేశీ ఎండి ఫిజీషియన్స్ కలిగిన మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్స్ దోపిడీ కి అడ్డు అదుపు లేకుండా పోతోంది, వాస్తవంగా రష్యా, ఉక్రైన్ లో ఎంబిబిఎస్ పూర్తి చేసాక వారికి ఎండి అని సర్టిఫికెట్స్ ఇస్తారు, అయితే ఇండియా లో ఆ డాక్టర్స్ మెడికల్ కౌన్సిల్ అఫ్ ఇండియా అర్హత పరీక్షను పాస్ అయ్యి ఉండాలి, ఒక సంవత్సరం హౌస్ సర్జన్ చేసి ఉండాలి అనే నిబంధనలు ఉన్నాయి,అందుకు విరుద్ధంగా జిల్లా కేంద్రంలో మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్స్ బరితెగించి రెచ్చి పోతున్నాయి అనే విమర్శలు వినబడుతున్నాయి ఎండి ఫిజీషియన్ ప్రక్కన ఉక్రెయిన్ లేదా రష్యా అని ఇండికెట్ చెయ్యకుండానే, జెన్యూన్ ఎం డి ఫిజిషియన్ బోర్డులు తగిలించుకుంటున్నారు. గ్రామాల నుండి అన్యం పుణ్యం తెలవని అమాయక జనాలకు అటు ఇటు గాని ఎండిలతో వైద్యం చేపిస్తున్నారు, అందిన కాడికి గుంజేస్తున్నారు. అలివికానప్పుడు చేతులు ఎత్తేస్తున్నారు అని ఆరోపణలు బలంగా వినపడుతున్నాయి తరచూ పేషెంట్లు రాలిపోవడం, ఆ తర్వాత సెటిల్ మెంట్స్ జరిగి పోవడం పరంపర గా కొనసాగుతోంది.. అయితే సంబంధిత అధికారుల నియంత్రణపై పలు అనుమానాలకు తావిస్తోంది. జిల్లా కలెక్టర్ ఆఫీస్ ముందు హైవె పై భారీ మల్టీస్పెషల్టి హాస్పిటల్ బోర్డు ఉంటుంది కాని అందులో పనిచేసే డాక్టర్ పేరు ప్లెక్సీ పై ఉండక పోవడం గమనార్హం నగ్నంగా ఇలాంటి ప్లెక్సీలు కనబడుతున్నాయి కానీ అధికారులు చూసి చూడనట్లు పోవడంపై పలు మా అనుమానాలకు తావిస్తోంది.. ఇప్పటికైనా ఈ బురిడీ కొట్టించే మల్టీ హాస్పిటల్స్ పై అందులో పని చేసే మల్టీ డాక్టర్స్ క్వాలిఫికేషన్స్ , అదేవిధంగా అందులో పని చేస్తున్న డాక్టర్లు వీరేనా వీరికి బదులు ఇంకొకరు వస్తున్నారా! అనే కోణంలో ఇన్వెస్టిగేషన్ చేసి మల్టీస్పెషల్టి హాస్పిటల్స్ దోపిడీని అరికట్టాలని పట్టణ ప్రముఖులు ప్రజలు కోరుకుంటున్నారు.


తొలి సమయం
ePaper.tholisamayam.in
Tholisamayam.in
25 May 2025 - Page 1

మానుకోట లో ఉక్రైన్,చైనా ఎండి డాక్టర్స్ చే
"మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్స్ దందా"

తొలి సమయం ప్రధాన ప్రతినిధి మహబూబాబాద్ మే 24:

## ఐదేళ్లలోపు చిన్నారులను అంగన్వాడీ కేంద్రాలలో చేర్పించాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

**తొలి సమయం వరంగల్ జూన్ 17**

హనుమకొండ: 3 నుంచి 5 సంవత్సరాలలోపు పిల్లలందరినీ తల్లిదండ్రులు దగ్గరలోని అంగన్వాడీ కేంద్రంలో చేర్పించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు.మంగళవారం మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ హనంకొండ జిల్లా, జిల్లా సంక్షేమ శాఖ అధికారి జయంతి గారి అధ్యక్షతన 49వ డివిజన్ జులైవాడ అంగన్వాడి కేంద్రంలో నిర్వహించిన అమ్మ మాట –అంగన్వాడి బాట ముగింపు కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో అంగన్వాడి సెంటర్ కి పిల్లల్ని పంపించినట్లయితే వారిలో శారీరక పెరుగుదలతో పాటు మానసిక, సామాజిక, మేధో అభివృద్ధి కూడా జరుగుతుందన్నారు.అంగన్వాడీ టీచర్స్ అందరూ చిత్తశుద్ధితో న్యూ కరికులమ్ ప్రకారం ఫాలో అవుతూ పిల్లలని అంగన్వాడీ కేంద్రం పూర్వ ప్రాథమిక పాఠశాలలో చేర్పించుకోవాల్సిందిగా ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి జె.జయంతి మాట్లాడుతూ ఉదయం 9 గంటలకే అన్ని అంగన్వాడీ కేంద్రాలలో బెల్ మోగించి ప్రీస్కూల్ కార్యక్రమాలని న్యూ టైం టేబుల్, సిలబస్ ద్వారా నిర్వహిస్తూ ప్రీస్కూల్ నమోదు, హాజరు ను పెంచి, పిల్లలని సాయంత్రం నాలుగు గంటల వరకు అంగన్వాడీ సెంటర్లోనే ఉంచవలసిందిగా కోరారు. ఆరోగ్యలక్ష్మి ద్వారా అందించే ఒక పూట సంపూర్ణ భోజనాన్ని గర్భిణీలు, బాలింతలు అంగన్వాడీ కేంద్రాలలోనే తినేలాగా సూచించారు.స్థానిక 49వ డివిజన్ కార్పొరేటర్ ఏనుగుల మానస రాంప్రసాద్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కూడా అంగన్వాడీ కేంద్రాలను వినియోగించుకోవాలని, ఒక గర్భిణీ గా ఉన్నప్పటి నుంచి అంగన్వాడి సెంటర్స్ లో నమోదు చేసుకొని, అంగన్వాడి సర్వీసెస్ అన్ని అందుకుంటూ పుట్టిన బిడ్డకి ఐదు సంవత్సరాల వయసు వచ్చేవరకు కూడా అంగన్వాడి సెంటర్ లో అంగన్వాడీ టీచర్ల చే సంరక్షించబడుతుందని తెలియజేశారు. అదేవిధంగా వారి కూతురైన ఆధ్యా పటేల్ మూడు సంవత్సరాలు పాపని కూడా అంగన్వాడి కేంద్రంలో జాయిన్ చేయడం జరిగింది. 30 మంది మూడు సంవత్సరాల నిండిన పిల్లలకి జిల్లా కలెక్టర్, 49వ డివిజన్ కార్పొరేటర్ ఏనుగుల మానస రాంప్రసాద్ సామూహిక అక్షరాభ్యాసాలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ ప్రాజెక్ట్ హనుమకొండ సిడిపిఓ ఎం విశ్వజ, సూపర్వైజర్స్ వి రాజలక్ష్మి , ఎం జ్యోతి, పోషణ అభియాన్ కోఆర్డినేటర్ డి. ప్రీతి, డిహెచ్ఈడబ్ల్యూ కోఆర్డినేటర్ డి కళ్యాణి అండ్ స్టాఫ్, సఖి అడ్మిన్ హైమావతి అండ్ స్టాఫ్, అంగన్వాడీ టీచర్లు ఎం ప్రసన్న, రమాతార , అంగన్వాడి హెల్పర్లు, ఏఎన్ఎంలు,ఆశా వర్కర్లు, అంగన్వాడి లబ్ధిదారులు పాల్గొన్నారు.



## అశ్వరావుపేట అక్రమ మట్టి దందా?

### అధికారులారా మీ వాటా ఎంత..?



**తొలి సమయం కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట జూన్ 17**

అశ్వరావుపేట సమాచారం ఇచ్చిన పట్టించుకోని పోలీస్ శాఖ మరియు రెవెన్యూ డిపార్ట్మెంట్ నన్ను ఎవడ్రా ఆపేది ఖబడ్దార్ అంటున్న మట్టి మాఫియా అందరిని డబ్బుతో కొనేశా అంటున్న మట్టి మాఫియా డాన్? సహకరిస్తున్న పోలీస్ అండ్ రెవిన్యూ శాఖల అధికారులు, విచ్చలవిడిగా మట్టి తోలుతూ అధిక రేట్లుగా విక్రయిస్తూ జేబులు నింపుకుంటున్న మట్టి మాఫియా ఒక టక్కు మట్టి వెయ్యి రూపాయ లా సామాన్యుడు ఇల్లు కట్టుకునే పరిస్థితి లేదని లబోదిబోమంటున్న పట్టణ ప్రజలు పట్టించుకోని అధికారులు ఇంటి ఫౌండేషన్కు పిడికిడి మట్టి ఇవ్వడానికి పర్మిషన్ ఉండవు కానీ మట్టి మాఫియా కు మాత్రం విచ్చలవిడిగా పర్మిషన్ అధికారులారా జర సోచో ఇదేమని ప్రశ్నించిన విలేకరులపై దురుసు ప్రవర్తన.

## కరపత్రాల ఆవిష్కరణ



**తొలిసమయం, ఇల్లందు.జూన్,17**

ఈనెల 22 ఆదివారం నాడు ఖమ్మం జిల్లా గొర్రెల పెంపకం దారుల సమావేశం ఖమ్మం బైపాస్ రోడ్ రామకృష్ణ ఫంక్షన్ హాల్ లో కురుమ యాదవుల సమస్యలపై భవిష్యత్తు ప్రణాళికను అనుసరించి సన్నాహక సమావేశం జరుగుతుందని, ఈ సమావేశానికి జిల్లాలోని సంఘాల అధ్యక్షులు కార్యదర్శులు, యాదవ కురుమ సంఘాల నాయకులు పాల్గొని జయప్రదం చేయవలసిందిగా అఖిల భారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్, జిల్లా అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య, జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్, ప్రముఖ సామాజికవేత్త లిక్కి కృష్ణారావు, గొర్రెల పెంపకం దారుల జిల్లా నాయకులు మేకల నాగేశ్వరరావు, అఖిల భారత యాదవ మహాసభ జిల్లా మహిళా నాయకురాలు కనక బండి విజయలక్ష్మి ఖమ్మంలో జరిగిన విలేకరుల సమావేశంలో పిలుపుని చ్చారు. ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ పార్టీ గెలుపు కొరకు కురుమ యాదవులు కీలక పాత్ర వహించారని, అయినా రాజకీయంగా ఎలాంటి ప్రాధాన్యత కల్పించలేదని తెలంగాణలో బీసీలలో అధిక శాతం ఉన్న యాదవులకు రాజకీయ ప్రాధాన్యత కల్పించకుండా కొన్ని రాజకీయ శక్తులు అడ్డుకుంటున్నాయని, గతంలో ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా, కురుమ యాదవులకు ప్రాధాన్యత కల్పించేవారని, అంతేకాకుండా కురుమ యాదవుల కులవృత్తి అయిన గొర్రెల పెంపకం పాడివృత్తిని ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తున్నారని, రాష్ట్రస్థాయి జిల్లా స్థాయిలో నామినేటెడ్ పోస్టులు కల్పించాలని, యాదవ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, కార్పొరేషన్ పరిధిలోని కురుమ యాదవులకు గొర్రెలకు బదులు పాడి గేదెలు మంజూరు చేయాలని, ఎన్ సి డి సి ,ఎస్ ఆర్ డి పి స్కీములను పునరుద్ధరించి రుణం పెంచాలని, తదితర డిమాండ్లతో భవిష్యత్తులో ప్రభుత్వాలను అడిగే క్రమంలో భవిష్యత్ ప్రణాళికను అనుసరించి జరిగే సమావేశం లో కార్యాచరణ ప్రకటిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గొర్రెల పెంపకం దారుల సహకార యూనియన్ మాజీ డైరెక్టర్లు మల్లె బోయిన శ్రీనివాస్, గూదే భద్రయ్య, జొన్న బోయిన పాపయ్య, డీసీఎంఎస్ డైరెక్టర్ మారుతి ఎట్టయ్య, మాజీ కార్పొరేటర్ చేతుల నాగేశ్వరరావు, సంఘాల అధ్యక్షులు సోమనబోయిన లింగయ్య, మల్లె బోయిన ఉపేందర్ బట్ట కోటేశ్వరరావు, మంద నాగేశ్వరరావు, దొంతబోయిన ఉపేందర్ తెల్లబోయిన రమణ, తోడేటి లింగరాజు వాకదాని కోటేశ్వరరావు కాలువ నరసింహారావు, పెద్ది బోయిన నారాయణ, తదితరులు పాల్గొన్నారు

## జిఎంకి వినతిపత్రం

**తోలిసమయం,ఇల్లందు. జూన్ 17**



ఇల్లందు సింగరేణి సులబ్ కార్మికులకుమూడు నెలల జీతాలు, పెండింగ్ లో ఉన్నాయి. వెంటనే జీతాలు ఇప్పించాలని, జీయం వీసం కృష్ణయ్య కి ఈరోజు వినతి పత్రం అందజేశారు. ఈ వినతిపత్రం కార్యక్ర మంలోషేక్ యాకుబ్ షావలి,ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్, టి యు సి ఐ రాష్ట్ర అధ్యక్షులు బ్రాంచ్ కార్యదర్శి కొత్తపల్లి రఘు పాల్గొని మాట్లాడుతూ! సులబ్ ఇంటర్నేషనల్ సోషల్ ఆర్గనైజేషన్ పేరుతో 30 సంవత్సరాలకు టెండర్ ఇచ్చారు ఈ టెండర్ మార్చి నుంచి ముగిసింది. తిరిగి మూడు సంవత్సరాలు ఎక్స్టెన్షన్ ఇవ్వడం వల్ల జీతాలు పెండింగ్లో ఉన్నాయి ఈ జీతాలు పెండింగ్లో ఉండటం వలన కార్మికులు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటూ ఉన్నారు స్కూల్లి స్టార్ట్ అయినాయి, పిల్లల పుస్తకాలు యూనిఫామ్ తదితర ఆర్థిక ఇబ్బందితో ముడిపడి ఉండటం వలన కార్మికులకు అప్పు పుట్టడం లేదు కావున తక్షణమే తమరు జోక్యం చేసుకొని ఈ కార్మికులకు రావాల్సిన మూడు నెలల వేతనాలు ఇప్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో, దుర్గారావు, విజయ్ శారద చంద్రు ఇస్తారు లక్ష్మణ్ మధు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేసుకోవాలి

**హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**

**హసన్ పర్తి మండలం పెంబర్తిలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించిన కలెక్టర్**

**తొలి సమయం వరంగల్ జూన్ 17**

హనుమకొండ: ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను లబ్ధిదారులు త్వరగా పూర్తి చేసుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ లబ్ధిదారులకు సూచించారు.మంగళవారం హనుమకొండ హసన్ పర్తి మండలం పెంబర్తి గ్రామంలో పురోగతిలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన పలువురు లబ్ధిదారులు స్లాబ్ నిర్మాణాలు,రూఫ్ లెవెల్, బేస్మెంట్ లెవెల్ వరకు చేరుకున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు జిల్లా కలెక్టర్ పరిశీలించి లబ్ధిదారులను పలు వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఇండ్ల నిర్మాణ పనులను ఏ విధంగా చేయిస్తున్నారని, మేస్త్రీలు ఇంటి నిర్మాణానికి ఎంత తీసుకుంటున్నారు, నిర్మాణ పనులను ఎప్పటి వరకు పూర్తి చేస్తారని, ఇండ్ల నిర్మాణానికి సంబంధించి ఫోటో క్యాప్చర్ చేస్తున్నారా అని లబ్ధిదారులు స్వరూప, రజిత, నిర్మల, అరుణ, సమ్మక్క, మంజుల, సులోచన, రాజేశ్వరిలను కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులకు దశలవారీగా బిల్లులు అందుతాయని, కాబట్టి లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసుకోవాలని



పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా గృహనిర్మాణ శాఖ పిడి రవీందర్, డీఈ సిద్ధార్థ నాయక్, డిప్యూటీ తహసిల్దార్ రహీం పాషా, ఎంపీడీవో కరుణాకర్ రెడ్డి, ఇతర అధికారులతో పాటు ఇందిరమ్మ ఇండ్ల కమిటీ ప్రతినిధులు, స్థానికులు పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కారానికే భూభారతి రెవెన్యూ సదస్సులు

**హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**

**హసన్ పర్తి మండలం సూదన్ పల్లి లో నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సులో పాల్గొన్న జిల్లా కలెక్టర్, అధికారులు**

**తొలి సమయం వరంగల్ జూన్ 17**

హనుమకొండ రాష్ట్రంలో భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం భారతి చట్టాన్ని అమలు చేస్తుందని, భూ సమస్యలున్నవారు భూభారతి రెవెన్యూ సదస్సులలో దరఖాస్తు చేసుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు.మంగళవారం హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండలం సూదన్ పల్లి లోని ప్రభుత్వ పాఠశాల ఆవరణలో రెవెన్యూ అధికారులు భూభారతి రెవెన్యూ సదస్సును నిర్వహించారు.ఈ సందర్భంగా సదస్సులో పాల్గొన్న రైతులు, స్థానికులతో కలెక్టర్ మాట్లాడుతూ ఎలాంటి భూ సమస్య ఉందని,కాస్తులో ఉన్నారా, సాదాబైనామాకు దరఖాస్తు చేశారా,భూములు అమ్మిన వారికి పాసుబుక్కులు ఉన్నాయా లేదా,భూములకు సంబంధించి ఎలాంటి ఆధారాలతో క్రయవిక్రయాలు చేశారు, తదితర భూ సమస్యలను గురించి అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ రెవెన్యూ సదస్సులో భూ సమస్యను గురించి దరఖాస్తు చేసుకున్నట్లయితే, తహసీల్దార్ సంబంధిత సమస్యపై విచారణ సాగిస్తారని రైతులు, స్థానికులకు సూచించారు. రైతులు తమ భూ సమస్యను పేర్కొంటూ రెవెన్యూ సదస్సులలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. అదేవిధంగా స్థానికులు తమకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కలెక్టర్ ను కోరగా అర్హులైన



ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు అందుతాయని, ఇండ్ల కోసం దరఖాస్తులను అందజేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో నాయబ్ తహసీల్దార్ ఎండి. రహీం పాషా, ఆర్ఐ ఫాజిల్, గృహనిర్మాణ శాఖ అధికారులు రవీందర్, సిద్ధార్థ నాయక్, ఎంపీడీవో కరుణాకర్ రెడ్డి, ఇతర అధికారులు, రైతులు,, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్య రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి

**యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి**

**జిల్లా స్థాయి యాంటీ డ్రగ్ కమిటీ సమావేశం లో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూన్ 17**




భద్రాద్రి కొత్తగూడెంను మాదకద్రవ్య రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పిలుపునిచ్చారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లా స్థాయి యాంటీ డ్రగ్ కమిటీ సమన్వయ సమావేశం జిల్లా ఎస్ పి రోహిత్ రాజు తో కలసి నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు,యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలన్నారు. మాదకద్రవ్యాలు వినియోగం లేకుండా పోలీసులు పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు. గంజాయి, మత్తు పదార్థాలు వినియోగించకుండా ఉండేలా కళాశాల యజమాన్యాలు, తల్లిదండ్రులు పిల్లలపై దృష్టి పెట్టాలన్నారు. విద్యాసంస్థల్లో నిర్వహించే పేరెంట్స్ టీచర్ సమావేశాల్లో డ్రగ్స్, గంజాయి వినియోగం వల్లే కలిగే అనర్థాలపై అవగాహన కల్పించాలని అన్నారు.గంజాయి వినియోగం వల్ల కలిగే అనర్థాలపై యదార్థ సంఘటన ఆధారంగా వారి భవిష్యత్తుపై ఎటువంటి ప్రభావం చూపడుతుందో వీడియోల ద్వారా జిల్లా వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. డ్రగ్స్, మాదకద్రవ్యాల వల్ల కలిగే నష్టాలపై వైద్య అధికారులతో అవగాహన కల్పించాలన్నారు. డ్రగ్స్, ఇతర మాదకద్రవ్యాలు అలవాటు ఉన్న వారిని గుర్తించి వారిని పునరావాస కేంద్రాలు ద్వారా అలవాటు మానిపించాలన్నారు. చుట్టుపక్కల ఎవరైనా పిల్లలు మాదకద్రవ్యాలను అలవాటు పడిన పడినట్లు తెలిస్తే వెంటనే సమాచారం అందించాలని కలెక్టర్ సూచించారు. మాదకద్రవ్యాల రవాణా, సాగు, వినియోగం నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్ర సరిహద్దుల వద్ద చెక్పోస్టుల ద్వారా నిరంతర నిఘా ఏర్పాటు చేయాలన్నారు. జిల్లాలో గంజాయి తో పాటు గుడుంబా నివారణకు సైతం అవసరమైన చర్యలు కచ్చితంగా చేపట్టాలన్నారు. జిల్లాలోని ఆసుపత్రులు మెడికల్ షాపుల్లో స్టాక్ వివరాలను ప్రతి నెల తనిఖీ చేయాలని కలెక్టర్ డ్రగ్ ఇన్స్పెక్టర్కు సూచించారు. చెడు అలవాట్ల వల్ల ఆరోగ్యం దెబ్బతింటుందని, ఆలోచన విధానం, ఆలోచన శక్తి నశిస్తాయన్నారు. భావితరాలు మాదకద్రవ్యాల పట్ల ఆకర్షితులు కాకుండా వారికి సమాజంలో మంచి, చెడు తెలియజేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.

**మాదకద్రవ్యాలు వినియోగించిన, రవాణా చేసిన పిడి యాక్టర్ నమోదు చేస్తాం : జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**

మాదకద్రవ్యాలు వినియోగించిన లేదా రవాణా చేసిన పీడి యాక్ట్ నమోదు చేస్తామని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అన్నారు. జిల్లా వ్యాప్తంగా ఈ సంవత్సరం ఇప్పటివరకు 3,500 కేజీల గంజాయిని సీజ్ చేసినట్టు ఆయన తెలిపారు. జిల్లాకు ఒరిస్సా నుండి వయా సీలేరు ద్వారా అటవీ ప్రాంతం నుండి గంజాయి రవాణా నియంత్రించేందుకు భద్రాచలం చెక్ పోస్ట్ ద్వారా 24 గంటల పటిష్టమైన నిఘా ఏర్పాటు చేసి గంజాయి రవాణా ను అడ్డుకుంటున్నామని తెలిపారు. రాష్ట్రంలోనే మొట్టమొదటిసారిగా మాదకద్రవ్యాలు గుర్తించేందుకు రెండు నార్కోటిక్ డాగ్ లను అందుబాటులోకి తీసుకువచ్చామని తెలిపారు. దానికి గాను రాష్ట్రస్థాయిలో అవార్డు కూడా అందుకున్నామన్నారు. ఆధ్యాత్మిక సాంకేతిక పరిజ్ఞానం మరియు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి జిల్లాలో మాదకద్రవ్యాల రవాణాకు అడ్డుకట్ట వేస్తున్నట్లు ఎస్పీ వివరించారు. మాదకద్రవ్య ల వినియోగం పట్ల విద్యార్థులకు మరియు యువకులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని వాటి వినియోగం వల్ల పడే శిక్షల గురించి తెలపాలని అధికారులకు సూచించారు. పాఠశాల లో పోక్సో చట్టంపై అవగాహన కల్పించాలన్నారు. మాదకద్రవ్యాలు వినియోగాన్ని అడ్డుకునేందుకు డ్రగ్ టెస్టింగ్ కిట్లను కూడా అందుబాటులోకి తేనున్నట్లు ఆయన తెలిపారు. భద్రాచలంలో డి ఎడిక్షన్ సెంటర్ ను కూడా అందుబాటులో తీసుకువచ్చినట్లు ఎస్పీ తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో భద్రాచలం ఏ.ఎస్.పి విక్రాంత్ సింగ్, ఎక్సైజ్ సూపర్ టెంట్ జానయ్య, ఇల్లందు డి ఎస్పీ రమణమూర్తి, కొత్తగూడెం ఆర్ టి ఓ వెంకటరమణ పాల్గొన్నారు.

## చెత్తా చెదారాన్ని చెత్త బుట్టలో వేయాలి

తోలిసమయం,ఇల్లందు.జూన్,17:

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రూపొందించిన 100 రోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా మెయిన్ రోడ్ హై స్కూల్ ఎదురుగల ఇల్లందు పురపాలక సంఘ షాపింగ్ కాంప్లెక్స్ లో మున్సిపాలిటీ సిబ్బందితోపాటు ఇల్లందు స్వచ్ఛభారత్ బ్రాండ్ అంబాసిడర్ గాయత్రీ పరివార్ డాక్టర్ సతీష్ ఖండేల్వాల్ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ చెత్తాచెదారాన్ని ప్రతివారు చెత్తబుట్టలో వేయాలని వేస్తూ ప్రజల్లో చైతన్యం తేవాలని రానున్న వర్షాకాలంలో కాలువలు పూడికలు లేకుండా ముందు గానే జాగ్రత్త పడాలని లేని ఎడల దోమలు వృద్ధి చెందకుండా స్వచ్ఛ కార్యక్రమాలు చేపట్టాలన్నారు వర్షాకాలంలో అంటు రోగాలు వ్యాప్తి చెందకుండా ముందస్తు జాగ్రత్త పడాలన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ స్వచ్ఛ సిబ్బంది, కార్యాలయ




సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ జిల్లా జర్నలిస్ట్స్ పిల్లలకు ఫీజు రాయితీ కల్పిస్తూ ఉత్తర్వులు జారీ

**వరంగల్ జిల్లా కలెక్టర్, డీఈఓ కు కృతజ్ఞతలు తెలియజేసిన టీఎస్ జేయూ**



**తొలి సమయం వరంగల్ జూన్ 17**

వరంగల్ జిల్లాలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్ట్స్ పిల్లలకు ప్రైవేట్ స్కూళ్లలో 50 శాతం ఫీజు రాయితీ కల్పించాలని టీఎస్ జేయూ వరంగల్ జిల్లా నాయకులు జిల్లా కలెక్టర్ నీ కోరగా తక్షణమే జిల్లా కలెక్టర్ జర్నలిస్టుల పిల్లలకు ఫీజు రాయితీ ని కల్పించాలంటూ వరంగల్ జిల్లా డిఈఓ కి తెలియపరచగా వరంగల్ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మంగళవారం రోజున వరంగల్ జిల్లా డీఈఓ ఎం. జ్ఞానేశ్వర్ జర్నలిస్ట్స్ పిల్లలకి రాయితీ కల్పిస్తూ ప్రొసీడింగ్ కాపీని టీఎస్జేయు (%యూజీఖ%) నాయకులకు అందజేశారు.ఈ సందర్భంగా టీఎస్ జేయు వరంగల్ జిల్లా నాయకులు వరంగల్ జిల్లాలో పనిచేస్తున్నటువంటి వర్కింగ్ జర్నలిస్ట్స్ పిల్లలకి ప్రైవేట్ పాఠశాలలో 50 శాతం ఫీజు రాయితీ కల్పిస్తూ ప్రొసీడింగ్ కాపీని ఇవ్వడం పట్ల వరంగల్ జిల్లా కలెక్టర్ మరియు డీఈఓ కి కృతజ్ఞతలు తెలియజేశారు.

## గుజరాత్ విమాన ప్రమాద ఘటనపై దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన వరంగల్ ఎంపీ కడియం కావ్య

**తొలి సమయం వరంగల్ జూన్ 17**



అహ్మదాబాద్ లో బోయింగ్ విమాన ప్రమాద దుర్ఘటన పట్ల వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. విమానం ఒక మెడికల్ కళాశాల మెస్ పై కూలడంతో కొత్త తరానికి వైద్య సేవలు అందించాల్సిన 50 కి పైగా వైద్యులు మృతి చెందడం హృదయ విదారకమని ఎంపీ ఆవేదన వ్యక్తం చేశారు. విమానంలో మృతి చెందిన 242 మంది ప్రయాణికులకు, సిబ్బందికి, ఘటనలో మృత్యువాత పడ్డ డాక్టర్లకు ఎంపీ సంతాపం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ వైద్య ఆరోగ్య కుటుంబ మంత్రిత్వ శాఖ ఉప సంఘం సభ్యురాలు కూడా అయిన ఎంపీ డాక్టర్ కడియం కావ్య డాక్టర్ల మృతి పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతి చెందిన డాక్టర్ల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు.

## పోలీస్ కమిషనర్‌ను కలిసిన జిల్లా కలెక్టర్



**తొలి సమయం వరంగల్ జూన్ 17**

హనుమకొండ జిల్లా కలెక్టర్ గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన స్నేహ శబరీష్ మంగళవారం వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ను కలిశారు.హనుమకొండలోనివరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయం లోని పోలీస్ కమిషనర్ ఛాంబర్ లో కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ను జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ కలిసి మొక్కను అందజేశారు.

## దివ్యాంగులకు 6000 పింఛన్ అందించాలి

**తోలిసమయం, ఇల్లందు.జూన్ 17**



కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలలో ఒకటైన వృద్ధులకు 4000 వెలు దివ్యాంగులకు 6000 వెలు పింఛన్ పెంచుతామని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం 18 నెలల ఐన కూడా వీటిపై స్పందించకపోవడం దారుణమని టిడిపి ఇల్లందు మండల అధ్యక్షులు పుట్టా ఉపేందర్ యాదవ్ విమర్శించారు కొత్తపింఛన్లు రాక పాత పింఛన్లతోనే దివ్యాంగులు వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళలు హెచ్ఐవి గీత కార్మికులు అనేకమంది ఆసరా పింఛన్ లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కొత్త పింఛన్లు ఎప్పుడు ఇస్తారా అని గంపెడాశతో ఎదురుచూస్తున్నారని పుట్ట ఉపేందర్ యాదవ్ అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త పింఛన్ల కోసం తక్షణమే సైట్ ఓపెన్ చేసి కొత్త వారికి పాత లబ్ధిదారులకు ఆసరా పెన్షన్లు పెంచే విధంగా చేయాలి అదేవిధంగా సదరం సర్టిఫికెట్లు లేని దివ్యాంగులకు సదరం క్యాంపులు నిర్వహించి వారికి సదరం సర్టిఫికెట్లు అందించాలి 57 సంవత్సరాలు నిండిన వృద్ధులకు కొత్త పెన్షన్ మంజూరు చేయాలి లేదంటే రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో ఓట్లు భారీగా చీలిపోయే అవకాశం ఉందని టిడిపి ఇల్లందు మండలం అధ్యక్షులు పుట్టా ఉపేందర్ యాదవ్ అన్నారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సాయం అందించిన కోడూరు శివకుమార్ గౌడ్




**బచ్చన్నపేట జూన్ 17 తొలి సమయం న్యూస్**

బచ్చన్నపేట మండలం కొన్నే గ్రామానికి చెందిన కుందారపు శ్రీకాంత్(40) గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఈరోజు చనిపోయినాడు అన్న విషయం తెలుసుకున్న కోడూరు శివకుమార్ గౌడ్ వెంటనే వారి కుటుంబాన్ని పరామర్శించి వారికి మనోధైర్యం చెప్పి అంత్యక్రియలకు గాను ₹5000 ఐదువేల రూపాయలు ఆర్థిక సాయం అందించాడు రెక్కాడితే గాని డొక్కాడని పేద కుటుంబాలకు ఎన్నింటికో ఆర్థిక సాయం అందిస్తున్న శివకుమార్ గౌడ్ ను గ్రామస్తులందరూ కొనియాడారు అతనితోపాటు కుందారపు గోపాల్ , ఏనుగుల రమేష్ కుందారపు దశరథ కుందారపు లక్ష్మీనారాయణ ఉప్పరి యాదగిరి కుందారపు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## కొట్లాట కేసులో రౌడీ షీటర్ రిమాండ్



**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ జూన్ 17**

సుజాతనగర్ మండలం, హరిలాల్ తండా గ్రామానికి చెందిన మాలోత్ అరుణ, అను మహిళను పాత కక్షలు మనసులో పెట్టుకొని అదే గ్రామానికి చెందిన రౌడీషీటర్ అయినా మాలోత్ విజయకుమార్ మరియు అతని తల్లి మాలోతు గోపి, మరియు అదే గ్రామానికి చెందిన మాలోత్ సంతోష్ అను వ్యక్తులు తేదీ 03.06.2025 నాడు బీరు సీసాతో దాడి చేసి కొట్టారని మరియు గొడవను ఆపడానికి వచ్చిన మాలోత్ నారాయణ, బద్రి, సుశీల లను కూడా కొట్టి గాయపరిచినారని సుజాతనగర్ పోలీస్ స్టేషన్లో కేసు పెట్టగా సుజాతనగర్ ఎస్సై మాలోత్. రమాదేవి కేసు దర్యాప్తు చేసి మాలోత్ విజయ్ కుమార్ ,మాలోత్ సంతోష్. మాలోతు గోపీలను ఈరోజు అరెస్టు చేసి కొత్తగూడెంలోని కోర్టు ముందు హాజరు పరిచి రిమాండ్ కు తరలించారు ఈ కేసులో ముద్దాయి అయినా మాలోత్ విజయ్ కుమార్ గతంలో కూడా పలు కొట్లాట కేసులలో ముద్దాయిగా ఉన్నందున అతని మీద రౌడీషీట్ కూడా సుజాతనగర్ పోలీస్ స్టేషన్లో ఉంది. కాబట్టి సుజాతనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీషీటర్లకు మరియు సస్పెక్ట్ షీటర్లు ఎవరైనా ఏదైనా కొట్లాటలు, గొడవలు చేసినట్లయితే వారి పైన చట్టపరమైన చర్య తీసుకోబడును. ఎస్సై రమాదేవి తెలిపారు

## కేబుల్ ఆపరేటర్ సమస్యలు పరిష్కరించాలి

**పోల్ టాక్స్ రద్దు చేయాలి డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క కు వినతిపత్రం**

**తెలంగాణ స్టేట్ కేబుల్ ఆపరేటర్ల సంక్షేమ సంఘం**

**తొలి సమయం తొర్రూరు జూన్ 17**



జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఈరోజు మర్యాదపూర్వకముగా కలిసి కేబుల్ ఆపరేటర్ల సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రం అందజేయడం జరిగింది. తొర్రూర్ నుండి వెళ్లిన కేబుల్ టీవీ ఆపరేటర్లు తెలంగాణ రాష్ట్రంలో కేబుల్ టీవీ ప్రారంభం నుండి గత 45 సంవత్సరాలుగా తమ సొంత పెట్టుబడితో ప్రారంభించి ఒక పెద్ద పరిశ్రమగా ఏర్పాటు చేసుకొని తెలంగాణ రాష్ట్రంలో ప్రత్యక్షంగా పరోక్షంగా సుమారు 50 వేల పైబడి కుటుంబాలు జీవిస్తున్నాయి వీరికి ఇది జీవనోపాధిగా మారింది ఇప్పటివరకు ఈ పరిశ్రమకు ప్రభుత్వాలు ఎలాంటి సహాయం అందించలేదు కేబుల్ ప్రసారాలను ఇంటింటికీ అందించుటకు కాను కరెంటు పోల్లకు వైర్లు కట్టినందుకు ప్రతి స్తంభానికి గ్రామపంచాయతీ పరిధిలో 15 రూపాయలు మునిసిపాలిటీ పరిధిలో 20 రూపాయలు ప్రతినెల కరెంటు బిల్లులో కలిపి బలవంతంగా వసూలు చేస్తున్నారు ఆయా గ్రామాలలో కేబుల్ ఆపరేటర్ల ఇట్టి బిల్లు వసూళ్లకు భరించలేక కేబుల్ నెట్వర్కులు మూసివేశారు ఫలితంగా కార్పొరేట్ కంపెనీలు డిటిహెచ్ లు సన్ డైరెక్ట్ లు ప్రజల మీద నెలసరి చార్జీలు భారం మోపుతున్నాయి ఫలితంగా వార్తా ప్రసారాలు వినోద కార్యక్రమాలలో ఎలాంటి ఆజామాసి ప్రభుత్వం చేతులలో లేకుండా పోతుంది మన తెలంగాణ సంస్కృతి కూడా కనుమరుగైపోతుంది అలాగే దీనిపైనే ఆధారపడి జీవిస్తున్న సుమారు 50 వేల కుటుంబాలు జీవనాధారం కోల్పోయి రోడ్డున పడే పరిస్థితిలో ఉన్నది కావున మీరు పోల్ టాక్స్ రద్దు చేయుటకు ప్రభుత్వాన్ని విన్నవించి మా కేబుల్ ఆపరేటర్లకు సహాయ సహకారాలు అందించవలసిందిగా కోరుచున్నాము ఇట్టి కార్యక్రమంలో కేబుల్ ఆపరేటర్ల సంక్షేమ సంఘం తెలంగాణ కేబుల్ టీవీ ఆపరేటర్లు జిల్లా నాయకులు పాల్గొన్నారు

# విద్యా, వైద్యం జాతీయా కరణ



**విశ్వ జంపాల**
**అడ్వకేట్**

ఒక జాతి అభివృద్ధి అనేది అక్కడి ఆర్థిక-ఆరోగ్య స్థితిగతులపై ఆధారపడి వుంటుంది. ఆర్థికం-ఆరోగ్యం సహా అన్ని రంగాలను విద్యా రంగం నిర్దేశిస్తుంది. విద్యాధికులున్న సమాజం ఆర్థికంగా, ఆరోగ్యంగా బలపడుతుంది. అమ్మ జన్మనిస్తే అక్షరం పునర్ జన్మనిస్తుంది. చదువు సంస్కారాన్ని, విజ్ఞానాన్ని నేర్పడమేగాక బ్రతుకు తోవను చూపిస్తుంది. సామాజిక, ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక రంగాల పరిపుష్టికి విద్యా హితోధికంగా సహకరిస్తుంది.

"ఆరోగ్యమే మహాభాగ్యం" అనేది అక్షరాల నిజం. భోగభాగ్యాలను కలుగజేసే సిరి సంపదలు ఆరోగ్యవంతమైన సమాజం ముందు దిగదుడుపే. విద్యకు, ఆరోగ్యానికి ఎన్ని సంపదలైనా సాటిరావు. మానసికంగా, శారీరకంగా ఆరోగ్యవంతులైన ప్రజలు సంపదలను సృష్టించగలరు. సమాజాన్ని ప్రగతి పధాన నడిపించగలరు. జాతికి జవ సత్వాలు నింపేది విద్య-వైద్యం మాత్రమే. అక్షరం శక్తికి ప్రతి రూపం. సమాజంలోని అన్ని రంగాలను అభివృద్ధి పథంలో అర్థవంతంగా నడిపించడంలో విద్య యొక్క పాత్ర అత్యంత ముఖ్యమైనది.

### ప్రభుత్వ, ప్రైవేట్ ధోరణులు

ఆధునిక రాజ్యాలు జాతీయ రాజ్యాలుగా ఏర్పడి సంక్షేమ రాజ్యాలుగా పిలువబడుతున్నాయి. ఈ రాజ్యాలలో ఏర్పడిన ప్రభుత్వాలు సంక్షేమ రాజ్యాలుగా గొప్పలు చెప్పుకుంటు పబ్బంగడుపు కుంటున్నాయి. ప్రజల పట్ల బాధ్యతగా వ్యవహరించాల్సిన ప్రభుత్వాలు సంక్షేమ విధులకు స్వస్తి పలికి రక్షణ పేరుతో పోలీసు విధులకు పరిమితమవుతున్నాయి. మిశ్రమ ఆర్థిక వ్యవస్థ ముసుగులో మనదేశ పాలకులు లాభార్జనే ధ్యేయంగా పని చేస్తున్న పెట్టుబడి దారులైన కార్పొరేట్ శక్తులకు లక్షల కోట్ల రూపాయల రాయితీలు ప్రకటిస్తూ వారి పాద సేవలో తరిస్తున్నారు. ప్రభుత్వ సంస్థలను పటిష్టం చేయాల్సిన పాలకులు ప్రైవేటు శక్తులకు దాసోహం అవుతున్నారు. ప్రైవేటు సంస్థలకు ప్రోత్సాహకాలు, రాయితీలు ఇస్తూ ప్రభుత్వరంగాన్ని, సంస్థలను పూర్తిగా నిర్లక్ష్యంచేస్తూ క్రమ క్రమంగా నిర్వీర్యంచేస్తున్నారు. సామాజిక సేవలందిస్తున్న సర్కారీ సంస్థలను అరకొర నిధులతో అవసాన దశలోనే ఉంచుతూ, ప్రజల విశ్వాసం కోల్పోయేలా చేస్తున్నారు. మరో ప్రక్క ప్రైవేటు వ్యక్తులైన కార్పొరేట్ శక్తులకు కావల్సిన వనరులన్నింటిని దొడ్డి దారిలో సమకూరుస్తూ ప్రోత్సహిస్తున్నారు. ప్రైవేటీకరణ- ప్రపంచీకరణ-స్వేచ్ఛా వాణిజ్యం (ప్రైవేటైజేషన్- గ్లోబలైజేషన్- లిబరలైజేషన్) మత్తులో మన ప్రభుత్వాలు మునిగి తేలుతూ, వాటి మాయలో పడి కొట్టుకు పోవడమే కాక, ప్రజలను సైతం బలిపీఠం ఎక్కిస్తున్నాయి. ప్రైవేటు శక్తుల దోపిడి, దౌర్జన్యాల వికృత రూపమే కార్పొరేటీకరణ.

ప్రజలందరికి సరిసమానంగా విద్యా-వైద్యం అందించాల్సిన సామాజిక బాధ్యత పాలకులపై ఉన్నదని మన రాజ్యాంగం నిర్దేశిస్తుంది. మన పాలకులు రాజ్యాంగానికి తూట్లు పొడుస్తూ కార్పొరేట్ విద్యా-వైద్య కళాశాలలకు ఎర్ర తివాచి పరిచి స్వాగతమిస్తున్నారు. కార్పొరేట్ శక్తులు కాసుల కక్కుర్తికోసం రోజురోజుకో పేరుతో హైటెక్ ప్రచారంతో ప్రజలను బూరడి కొట్టిస్తున్నారు. దీని చెడు పరిణామమే టెక్నో, ఈటెక్నో, హైటెక్, ఐఐటి, త్రిబులటి ఫౌండేషన్ స్కూల్స్, మోడల్ స్కూల్స్, సూపర్ స్పెషాలిటీ, మల్టీ సూపర్ స్పెషాలిటీ దవాఖానాలు. ప్రజల బలహీనతలను ఆసరాగా తీసుకొంటున్న కార్పొరేట్ శక్తులు అధిక ధనార్జన కోసం ప్రభుత్వ పెద్దల అండదండలతో అన్ని రకాల వక్ర మార్గాలను అవలంబిస్తున్నారు. దీనిలో భాగంగానే జనరిక్ మెడిసిన్ (తక్కువ రకం మందులను, ఎక్కువ ధరలకు అమ్మడం) అవసరంలేని టెస్టులు, అనవసరపు ఆపరేషన్లు (శస్త్ర చికిత్సలు) సాధారణ జ్వరం, కడుపు నొప్పితో ప్రైవేటు ఆసుపత్రికి పోతే ఉన్నవి లేనివి కల్పించి చెప్పి రోగులను భయ భ్రాంతులకు గురిచేస్తూ లక్షలాది రూపాయలను గుంజుతున్నారు. జబ్బు ఒకటైతే చికిత్స మరొకటి చేస్తున్నారు. ప్రభుత్వం అందించే రాయితీలు, ప్రోత్సాహకాలు, ఆరోగ్యశ్రీ, బోధన రుసుముల నిధులు సైతం కార్పొరేట్ శక్తులకే అందుతున్నాయి. గ్రామాలలో రోగులకు ప్రథమ చికిత్స అందిస్తున్న కల్మషంలేని గ్రామీణ వైద్యులు (రిజిష్టర్డ్ మెడికల్ ప్రాక్టీషనర్ (%=.వీ=%.) ప్రైవేట్ మెడికల్ ప్రాక్టీషనర్ (%ా.వీ=%.) లు కార్పొరేట్ శక్తుల కమీషన్ మాయాజాలంలో పావులుగా మారి ప్రథమ చికిత్సను కార్పొరేట్ ఆసుపత్రులకు తాకట్టుపెట్టి కమీషన్ ఏజంట్లుగా అవతారమెత్తారు.

ప్రభుత్వ విద్యాలయాలు, వైద్యశాలల అభివృద్ధిని పట్టించుకోని పాలకులు కార్పొరేట్ విద్య-వైద్య సంస్థలకు లక్షల కోట్ల రూపాయలను వివిధ పథకాల రూపంలో దారిమల్లిస్తూ కార్పొరేట్ శక్తుల సర్వతో ముఖాభివృద్ధికి, బలోపేతానికి కంకణం కట్టుకున్నారు. కార్పొరేట్ ఆసుపత్రుల ఖరీదైన కాసుల వైద్యాన్ని సగటు మానవుడు అందుకోలేక వింత రోగాలు, విష జ్వరాల బారినపడి మృత్యువాత పడుతున్నారు.

ప్రభుత్వ విద్య-వైద్య సంస్థలపై సవతి తల్లి ప్రేమను ఒలకబోస్తున్న మన ప్రభుత్వాలు ప్రైవేటు రంగంలో నడుస్తున్న కార్పొరేట్ విద్య-వైద్య సంస్థల అధిపతుల అడుగులకు మడుగులొత్తుతూ కాసుల వర్షం కురిపిస్తున్నారు. ఎయిడెడ్, ఫీజు రీ-ఎంబర్స్మెంట్, ఆరోగ్యశ్రీ మొదలైన పథకాలు రాయితీల పేరుతో లక్షల కోట్ల రూపాయల ప్రజా ధనం, ఖరీదైన భూములను కార్పొరేట్ సంస్థలకు ధారా దత్తం చేస్తున్నారు. దీని ఫలితంగానే కార్పొరేట్ విద్య-వైద్య సంస్థలు పుట్ట గొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి. నాణ్యత ప్రమాణాల కన్నా హైటెక్ హంగుల ఆకర్షణ కార్పొరేట్ సంస్థల

మంత్ర దండంగా మారింది. కార్పొరేట్ సంస్థలు అటు ప్రభుత్వ సొమ్మును, ఇటు ప్రజల సొమ్మును జలగల మాదిరిగా పీలుస్తున్నాయి. లక్షలు కుమ్మరించి కోట్లకు పడగలెత్తిన కార్పొరేట్ శక్తులు ప్రభుత్వాలను శాసిస్తున్నాయి. కార్పొరేట్ శక్తుల పుణ్యమా అని చదువుకోవాల్సిన రోజులు పోయి, చదువు కొనాల్సిన రోజులు వచ్చాయి "విలువలతో కూడిన విద్య"కు తిలోదకాలిచ్చి "ధరలతో కూడిన విద్య" ను అమలుపరుస్తున్నారు. విద్య-వైద్యం ప్రజల ప్రాథమిక హక్కు. ప్రజలందరికి సమానంగా దక్కవలిసి ఉన్నది. అందుకు కావల్సిన ప్రణాళిక బద్ధమైన కృషిని ప్రభుత్వం నిర్వహించవలసి ఉంది. కార్పొరేట్ శక్తులు, ప్రభుత్వం కలిసి విద్య-వైద్యాన్ని "అంగడి సరుకు" గా "అందని ద్రాక్ష" గా మార్చారు.

ఉన్నత చదువులు-ఉద్యోగార్హత కోసం ఉమ్మడి ప్రవేశ పరీక్ష (కామన్ ఎంట్రన్స్), పోటీ పరీక్షలను నిర్వహిస్తున్న మన ప్రభుత్వాలు ఉమ్మడి విద్య (కామన్ సిలబస్), ఉమ్మడి పాఠశాల (కామన్ స్కూల్) విధానాన్ని పాటించకుండా అసమానతలు, అంతరాలతో కూడిన కార్పొరేట్ విధానాన్ని అనుసరిస్తున్నాయి. కార్పొరేట్ స్కూలు విద్యార్థులకు సాధారణ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు కలిపి కామన్ పరీక్షల పేరుతో ఒకేరకమైన పరీక్షలు నిర్వహించడం ఎంతవరకు సరైనది? దీన్ని మరొక రకంగా చెప్పాలంటే బలవంతునికి, బలహీనుడికి పరుగుపందెం పెట్టి ఎట్లా గెలుస్తావో గెలువు అని అపహాస్యం చేసినట్లుంది. ఉపాధ్యాయ, విద్యార్థి, మేథావుల పౌరహక్కుల సంఘాలు ఈ అసంబద్ధ విధానాల పట్ల స్పష్టమైన వైఖరులను కలిగి వుండక పోవడం, వాటిని నివారించలేక పోవడం బాధాకరం.

ప్రజా సేవకులుగా చెప్పుకుంటున్న ప్రభుత్వ ఉద్యోగులు, ప్రజా ప్రతినిధులు, రాజకీయ నాయకులకు ప్రభుత్వ విద్య-వైద్య సంస్థల పట్ల సరైన నమ్మకం గాని, విశ్వాసం గాని లేకనే ప్రైవేటు కార్పొరేట్ సంస్థలను ఆశ్రయిస్తున్నారు. పైకి మాత్రం ప్రభుత్వ సంస్థలను బ్రతికించుకుందాం. ప్రైవేటీకరణను అడ్డుకుందాం అంటూ ఉద్యమాలు చేస్తూ బహు బాగా నటిస్తున్నారు. వైద్య-ఆరోగ్య శిభిరాలు, బడిబాట, కడుపు నింపని మధ్యాహ్న భోజన పథకాలు, సర్వశిక్షా అభియాన్, రాజీవ్ విద్యామిషన్, రాజీవ్ ఆరోగ్యశ్రీ, తదితర పథకాలతో ప్రజలను ప్రలోభాలకు గురిచేస్తూ, మభ్య పెడుతున్నారు. "ఈ దేశ భవిష్యత్ తరగతి గదులల్లో నిర్మితమవుతున్నది అనేది నాటి మాట. తరగతి గదుల్లో భావ దారిద్యంతో కూడిన బ్రతుకు దారిద్యం రూపొందించ బడుతుందనేది నేటి మాట".

మానవ విలువలను మంట కలిపిన మను వాద కాలం నుండే మన దేశ విద్యా విధానం మొత్తం కాషాయీకరణతో నిండివుంది. విద్యా వ్యవస్థ, అగ్రకుల దోపిడి, అణిచివేత భావజాలంతో నిర్మితమైంది. దీన్ని కొనసాగించడమే తప్పా, సవరించే ప్రయత్నం ప్రభుత్వం చేయలేదు. శాస్త్రీయ, ప్రజాస్వామ్య, లౌకిక విద్యా విధానం కోసం దేశంలో అనేక రకాలుగా ఉద్యమాలు జరుగుతున్నాయి. ఈ ఉద్యమాలు వాస్తవాలకు దూరంగా ఉండడం మూలంగా, ప్రజలను ఐక్యం చేస్తూ సంఘటిత శక్తిగా ఎదగలేక పోయాయి. విజయం దిశగా అడుగులు పడలేదు. బిజేపి అధికారంలోకి వచ్చిన తరువాత కాషాయీకరణ, కార్పొరేటీకరణల ప్రభావం మరింత తీవ్రంగా ఉంటుందని మేధావి వర్గాలు ఆందోళన చెందుతున్నాయి. అనిల్ సద్గోపాల్, ప్రొఫెసర్ హరగోపాల్, చక్రాధర్రావు, నర్సింహారెడ్డి, రమేష్ పట్నాయక్, ప్రొఫెసర్ లక్ష్మీనారాయణతో పాటు మరికొందరు మేధావుల నేతృత్వంతో 10 భాగాస్వామ్య సంఘాలతో ప్రభుత్వ విద్యా పరిరక్షణ జాతీయ కమిటి ఏర్పడింది. నవంబర్ 2, 2014న దేశ వ్యాప్తంగా అఖిలభారత విద్యా పోరాట యాత్ర ఈ కమిటి ఆధ్వర్యంలో 18 రాష్ట్రాలలో ప్రారంభమై డిసెంబర్ 4న భోపాల్లో ముగిసింది. విద్యా రంగంలో ప్రైవేట్, కార్పొరేటీకరణను నిషేధించాలి. కామన్ స్కూల్ విద్యా విధానంలో ప్రభుత్వమే ప్రజలందరికి సమానమైన, నాణ్యమైన విద్యను అందించాలి. విద్యా కాషాయీకరణను వ్యతిరేకించాలి. తదితర డిమాండ్లతో ఈ పోరాట యాత్ర కొనసాగింది. 105 ప్రజా సంఘాలు, పార్టీలతో పాటు 45 మంది మేధావులు ఈ పోరాట యాత్రకు మద్దతు ప్రకటించారు.

## పల్లెబాటలో పాల్గొన్న టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి

**తొలి సమయం తొర్రూరు జూన్ 17**

దేవరుప్పుల మండల పరిధిలోని దరవత్ తండా, బంజారా గ్రామం, చిన్నమాడూరు వంటి పల్లె ప్రాంతాల్లో నిర్వహించిన పల్లెబాట కార్యక్రమంలో పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ శ్రీమతి ఝాన్సి రాజేందర్ రెడ్డి ప్రతి తండాలో ఆమె పర్యటించి స్థానిక ప్రజలతో మమేకమై సమస్యలను నేరుగా విని స్పందించారు. తాగునీటి సమస్య, రహదారి కొరత, పింఛన్లు, హౌసింగ్ సమస్యలపై స్థానికులు అభ్యర్థనలు తెలియజేయగా, వారు వాటిని శ్రద్ధగా గమనించి ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా ఝాన్సి రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ..ఈ గ్రామాల్లో నాకు లభించిన ఆదరణ అనన్యసాధారణం. మీ సమస్యలు మా బాధ్యత. పల్లెబాట కార్యక్రమం ద్వారా మా పాలన ప్రజల గడప దాకా చేరింది. ప్రతి కుటుంబం, ప్రతి పల్లె అభివృద్ధి చెందాలి అన్నదే మా లక్ష్యం. అంతేకాకుండా, పాలకుర్తి శాసనసభ్యురాలు యశస్విని రెడ్డి నాయకత్వంపై ప్రత్యేకంగా ప్రశంసలు గుప్పిస్తూ, ఇంత చిన్న వయస్సులోనే ప్రజల నాడి తెలుసుకుని, వారికోసం నిబద్ధంగా పనిచేస్తున్న నాయకురాలు



యశస్విని రెడ్డి వారి శ్రమ, త్యాగం, వినయశీలత నాకు ఎంతో ప్రేరణగా నిలుస్తోంది. వారి నాయకత్వంలో పాలకుర్తి నియోజకవర్గం అభివృద్ధిలో ముందంజ వేస్తోంది అని తెలిపారు. ఈ పర్యటనలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, స్థానిక మహిళా సంఘాలు, యువత, గ్రామ పెద్దలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామస్తులు తమ గ్రామాల్లోకి ఎమ్మెల్సీ స్థాయి నేత రాకతో ఉత్సాహం వ్యక్తం చేశారు.

TEL TEL RNI NO 12283 VEMULA AYODHYA RAMULU TOLI PODDU PUBLICATIONS AND PRINTERS GRAPHICS
H-NO 1-6-155/43/45/4 NANDI NAGAR POST:MANDAL DIST: MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506 101

# చెరువు పూడిక మట్టితో రైతన్నకు మేలు

## - సారవంతమైన నేల.... రైతన్నకు ఆదా - జిల్లా హార్టికల్చర్ అధికారి మరియన్న



**మహబూబాబాద్, జూన్ 17**

పూడిక మట్టి అనేది చెరువులు, నదులు, ఇతర జలమయ ప్రాంతాలలో పేరుకుపోయిన మట్టి. ఇది అనేక విధాలుగా ఉపయోగించబడుతుందని ముఖ్యంగా వ్యవసాయం పర్యావరణం కోసం పూడిక మట్టి చాలా ఉపయోగమని జిల్లా ఉద్యానపరిశ్రమ అధికారి జినుగు మరియన్న వివరించారు. పూడిక మట్టి ఉపయోగాలు రైతన్న కు లాభాలు గూర్చి మంగళవారం తెలిపారు. పంట దిగుబడిని పెంచుతుందని పూడిక మట్టిలో నత్రజని, భాస్వరం, పొటాషియం వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇది మొక్కల పెరుగుదలకు సహాయపడుతుంది మరియు దిగుబడిని పెంచుతుంది.

**నేల సారవంతం చేస్తుంది**

పూడిక మట్టిలో ఉండే సేంద్రియ పదార్థం నేల యొక్క సారవంతతను పెంచుతుంది. ఈ మట్టి నీటిని నిల్వ చేయడానికి సహాయపడుతుంది, ఇది మొక్కలకు అవసరమైన తేమను అందిస్తుంది.

**రసాయనిక ఎరువుల వినియోగాన్ని తగ్గిస్తుంది**

పూడిక మట్టిలో పోషకాలు ఉండటం వలన, రసాయనిక ఎరువుల వినియోగాన్ని తగ్గించవచ్చు.

**పర్యావరణానికి సహాయపడుతుంది**

పూడిక మట్టిని ఉపయోగించడం వలన, రసాయనిక ఎరువుల వల్ల కలిగే పర్యావరణ కాలుష్యం తగ్గుతుంది.

**నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచుతుంది**

పూడిక మట్టిని చెరువులలో నుండి తొలగించడం వలన, వచ్చే వర్షాకాలంలో నీటి నిల్వ సామర్థ్యం పెరుగుతుంది.

**పంటల చీడపీడల బారి నుండి కాపాడుతుంది:**

సూక్ష్మ పోషకాలు (జింక్, ఐరన్, మాంగనీస్, కాపర్, బోరాన్) చీడపీడల బారి నుండి మొక్కలను కాపాడుతాయి.

**మట్టి ఆకృతిని మెరుగుపరుస్తుంది:**

పూడిక మట్టిలో ఉండే సేంద్రియ పదార్థం మట్టి ఆకృతిని మెరుగుపరుస్తుంది, దీని ద్వారా మొక్కల వేర్లు బాగా పెరుగుతాయి.

**మొక్కల పెరుగుదలకు సహాయపడుతుంది:**

పూడిక మట్టిలో ఉండే సూక్ష్మజీవులు మొక్కల పెరుగుదలకు సహాయపడతాయి.

**చెరువు మట్టితో ప్రయోజనాలు:**

ఈ మట్టితో చెరువు నిండుతుంది. వేసవిలో నీళ్లు తక్కువగా ఉండడం వల్ల ఈ మట్టిని పూడిక తీయడం వల్ల మళ్లీ వచ్చే ఏడాది చెరువులో నీటి నిల్వ సామర్థ్యం పెరుగుతుంది. ఎక్కువ నీళ్లు నిలిచే అవకాశం ఉంటుంది. తద్వారా నీటి లభ్యత పెరుగుతుంది.

**పూడిక మట్టితో పుట్టెడు లాభాలు ...**

తదితర పోషకాలు పూడిక మట్టిలో ఉన్నాయని పరిశోధనలో తేలింది. పూడిక మట్టి వాడకం వలన 50శాతం రసాయనిక ఎరువుల వినియోగం తగ్గును.చేనుకు చేవ చెరువుమట్టి. చెరువులలోని సారవంతమైన మట్టిలో ఎన్నో పోషకాలు ఉంటాయి. పూడిక మట్టి పెరుగుతున్న మొక్కలకు పోషకాలను అందిస్తుంది. ఎందుకంటే ఈ మట్టి ప్రాంతం మొక్కలు పెరగడానికి అవసరమైన కార్బన్ మరియు నైట్రోజన్ అణువులను అందించడం ద్వారా ప్రధాన జీవ పోషకాల సైక్లింగ్‌ను చేస్తుందని వివరించారు.

# లంచం తీసుకుంటూ అనిశా అధికారులకు పట్టుబడిన హైదరాబాద్ మహా నగర పాలక సంస్థ, కాప్రా సర్కిల్-1 కార్యాలయంలోని సహాయక కార్యనిర్వాహక ఇంజనీరు బి. స్వరూప

**ఎల్బీనగర్ ప్రతినిధి,17 జూన్ :**

ఫిర్యాదుధారుడు పూర్తి చేసిన పనిని కొలతల పుస్తకంలో నమోదు చేయడానికి" అధికారిక సహాయం చేసేందుకు అతని నుండి రూ. 1,20,000/- లంచం తీసుకుంటూ తెలంగాణ అనిశా అధికారులకు పట్టుబడిన హైదరాబాద్ మహా నగర పాలక సంస్థ, కాప్రా సర్కిల్-1 కార్యాలయంలోని సహాయక కార్యనిర్వాహక ఇంజనీరు.బి. స్వరూప. ఒకవేళ ఏ ప్రభుత్వ సేవకుడు అయినా లంచం అడిగినట్లయితే ప్రజలు దయచేసి తెలంగాణ అవినీతినిరోధకశాఖ వారి "టోల్ ఫ్రీ నెంబర్ 1064 కు డయల్ చేయండి". అంతే కాకుండా వివిధ సామజిక మధ్యమాలయిన "వాట్సాప్ ( 9440446106) ఫేస్ బుక్ (**Telangana ACB**), ఎక్స్ (**@TelanganaACB**) మరియు వెబ్ సైట్ (acb.telangana.gov.in) ద్వారా కూడా తెలంగాణ అనిశా ను సంప్రదించవచ్చును అనిఫిర్యాదుధారుల / బాధితుల వివరములు గోప్యంగా ఉంచబడును అని అధికారులు తెలిపారు.



# నియోజకవర్గంలోని ప్రతి రోడ్డు 5.5 మీటర్ల వెడల్పు ఉండాల్సిందే

### రోడ్ల నిర్మాణంలో నాణ్యత పై రాజీ పడేది లేదు

### రోడ్ల నిర్మాణ పనితీరు పై అధికారులు, కాంట్రాక్టర్లతో సమీక్షలో.... కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి



**మునుగోడు, జూన్ 17 :**

మునుగోడు నియోజకవర్గంలో పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి శాఖ ల ఆధ్వర్యంలో నిర్మిస్తున్న రోడ్ల పనుల పురోగతిపై మునుగోడు లోని అధికారిక క్యాంపు కార్యాలయంలో పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి అధికారులు, రోడ్డు నిర్మాణ కాంట్రాక్టర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు గౌరవ మునుగోడు శాసనసభ్యులు శ్రీ కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి గారు... సాగర్ రోడ్డు నుండి ముష్టిపల్లి వరకు, ముష్టిపల్లి నుండి నాంపల్లి వరకు జరుగుతున్న ఆర్ అండ్ బి రోడ్ల పనులు ఎంతవరకు వచ్చాయని కాంట్రాక్టర్లను అడిగి తెలుసుకున్నారు.. రోడ్డు నిర్మాణంలో నాణ్యత పాటించాలని నాణ్యత విషయంలో రాజీ పడేది లేదని స్పష్టం చేశారు.. వీటితోపాటు అంగడిపేట నుండి లెంకలపల్లి వరకు చేపట్టబోయే రోడ్డు పనులకు సంబంధించి టెండర్ ప్రొసీజర్ ఎంతవరకు వచ్చిందని ఆరా తీశారు... నాంపల్లి నుండి ఇడికుడ వరకు, ఇడికుడ నుండి కమ్మగూడెం(తెరట్ పల్లి) వరకు ఉన్న పంచాయతీరాజ్ రోడ్లను ఆర్ అండ్ బి రోడ్లుగా మార్చిన తర్వాత వాటి పనులకు సంబంధించి పురోగతి పై ఆరా తీశారు... వీటితోపాటు నియోజకవర్గంలో **HAM(Hybrid Annuity Model)** కింద ఎన్ని రోడ్లకు ప్రపోజల్స్ పంపించారనే విషయాలపై చర్చించారు... పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో నియోజకవర్గ వ్యాప్తంగా జరుగుతున్న పిఆర్ రోడ్ల పనుల పురోగతిపై అధికారులు, కాంట్రాక్టర్లతో చర్చించారు... ప్రస్తుతం జరుగుతున్న 57 రోడ్ల పనులు ఎంతవరకు వచ్చాయి ఎప్పటి వరకు పూర్తవుతాయని ఆరా తీశారు... ఇవే కాకుండా మరో 34 పి ఆర్ రోడ్ల టెండరింగ్ ప్రక్రియ ఎంతవరకు వచ్చిందని అధికారులను అడిగి తెలుసుకున్నారు... ప్రస్తుతం జరుగుతున్న 89 రోడ్డు పనుల ప్రోగ్రెస్ పై ఫోకస్ పెట్టి ప్రతిరోడ్డు 5.5 మీటర్లు వెడల్పు తో నాణ్యతతో నిర్మించాలన్నారు... నియోజకవర్గం లోని ప్రతి పిఆర్ రోడ్డు 3.75 మీటర్ల నుండి 5.5 మీటర్ల వెడల్పుకి మార్చాలని అధికారులను ఆదేశించారు... నియోజకవర్గంలో ఏ రోడ్డును చూసినా కూడా 5.5 మీటర్ల వెడల్పుతో ఉండాలని సూచించారు.. విడతల వారీగా నియోజకవర్గంలోని అన్ని రోడ్లను నిర్మాణం చేసుకోవాలన్నారు.. మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా నాణ్యతతో కూడిన రోడ్ల నిర్మాణం కోసం, ప్రభుత్వంతో మాట్లాడి నిధులు తెప్పించే బాధ్యత నాదని, నాణ్యత రోడ్ల నిర్మాణం చేయాల్సిన బాధ్యత మీపై ఉందని కాంట్రాక్టర్లకు సూచించారు.. ఈ సమీక్ష సమావేశంలో రోడ్డు నిర్మాణ కాంట్రాక్టర్లతోపాటు, పంచాయతీరాజ్ ఈ ఈ గిరిధర్, ఆర్ అండ్ బి మునుగోడు డి ఈ శరత్ చంద్ర, పి ఆర్ ఎ ఈ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ లబ్ధిదారులకు, కమిటీ సభ్యులకు, మేస్త్రీలకు అవగాహన సదస్సు

### ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీ దొంతి మాధవ రెడ్డి, కలెక్టర్ శ్రీమతి సత్యశారద

**నర్సంపేట, జూన్ 17:**

వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గ కేంద్రంలో ఇందిరమ్మ లబ్ధిదారులకు , కమిటీ సభ్యులకు, మేస్త్రిలకు నిర్వహించిన అవగాహన సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి , కలెక్టర్ సత్యశారద పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ నియోజకవర్గంలో నేటికి 3176 ఇండ్లకు మంజూరు పత్రాలు ఇచ్చామని తెలిపారు. మరో 3,000 ఇండ్లు త్వరలో ఇవ్వనున్నట్లు తెలిపారు.ఇండ్ల నిర్మాణానికి మొరం(మట్టి)



సమస్య లేకుండా లబ్దిదారులు తహసీల్దార్లకు దరఖాస్తు పెట్టి అనుమతి తీసుకొని మొరం ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. మేస్త్రిలకు అధిక మొత్తంలో ఉపాధి దొరుకుతుందని, వారు కూడా లబ్ధిదారులకు ఇబ్బందులకు గురి చేయకుండా లబ్దిదారులకు, ప్రభుత్వానికి సహకరించాలని కోరారు.ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులు మాట్లాడుతూ వెంట వెంటనే విడతల వారీగా బిల్లులు మంజూరు అవుతున్నాయని సంతోషం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి, ఎమ్మెల్యే గారికి వారు కృతజ్ఞతలు తెలిపారు.

## ఎస్డబ్ల్యూఎఫ్ రాష్ట్ర 4వ మహాసభలు జయప్రదం చేయాలని కోరుతూ జిల్లా జీపు జాత ఇల్లందు రాక



**తొలిసమయం, ఇల్లందు. జూన్ 17**

జూన్ 21,22 తేదీలలో ఖమ్మం నగరంలో జరుగుతున్న ఎస్ డబ్ల్యూ ఎఫ్ 4వరాష్ట్ర మహాసభలు జయప్రదం చేయాలని కోరుతూ నిన్న ఈ రోజు ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనీ డిపోలలో జీపు జాత ఇల్లందు డిపో వద్ద కు వచ్చింది. ఈ సందర్భంగా డిపో వద్ద ఎస్ డబ్ల్యూ ఎఫ్ జెండా ను ఆవిష్కరించారు.అనంతరం డిపో ఎదుట ఐ వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన సభలో స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ (సీఐటీయూ) రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఉమ్మడి జిల్లా కార్యదర్శి ఏ వెంకటేశ్వర్లు, పిట్టల సుధాకర్ లు పాల్గొని మాట్లాడుతూ ఎస్ డబ్ల్యూ ఎఫ్ రాష్ట్ర మహాసభలు ఖమ్మం లో జరుగుతున్న నేపధ్యంలో జాతా ఇల్లందు డిపో వద్దకు వచ్చిందని రాష్ట్ర మహాసభలలో ఆర్ టీ సీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం మహాసభ లోచర్చించి పోరాటాల రూపకల్పన కు కార్య చరణకు కృషి చేస్తుందని అన్నారు.ఉమ్మడి జిల్లా నేతలు జే నాగేశ్వరరావు, తోకల బాబు లు పాల్గొని మాట్లాడుతూ ఆర్ టీ సీ పరిరక్షణకు కూడా కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమం లో సీటు జిల్లా సహాయ కార్యదర్శి అబ్దుల్ నబి, తాళ్లూరి కృష్ణ, వేమూరి నాగరాజు,అంజయ్య,నసీరుద్దీన్, సురేష్, పీ లక్ష్మణ్ రావు,తదితరులు పాల్గొన్నారు.

# పెద్దవంగర మండలంలో గ్రామీణ అభివృద్ధికి శంకుస్థాపన

**4 కోట్లతో రహదారుల నిర్మాణం**

**గ్రామాల అభివృద్ధే లక్ష్యం : ఎమ్మెల్యే యశస్విని రెడ్డి**



**తొలి సమయం పెద్ద వంగర జూన్ 17**

పెద్దవంగర మండలంలో మౌలిక వసతుల అభివృద్ధి దిశగా కీలకమైన పురోగతి జరిగింది. పెద్దవంగర, పోచారం, చిట్యాల గ్రామాల్లో సిఆర్ఆర్ నిధుల ద్వారా మంజూరైన సీసీ రోడ్లు మరియు డ్రైనేజీ నిర్మాణ పనులకు పాలకుర్తి శాసనసభ్యురాలు యశస్విని రెడ్డి శంకుస్థాపన చేసి భూమిపూజ నిర్వహించారు. మంజూరైన సిఆర్ఆర్ నిధుల వివరాలు పెద్దవంగర గ్రామానికి - 19 లక్షలు, పోచారం గ్రామానికి - 5 లక్షలు, చిట్యాల గ్రామానికి - 5 లక్షలు.. అంతేకాకుండా, పోచారం నుండి వడ్డేకోతపల్లి వరకు సుమారు ?3.95 కోట్లు వ్యయంతో నిర్మించబోయే ప్రధాన రహదారి నిర్మాణానికి కూడా శంకుస్థాపన చేశారు. ఈ రహదారి పూర్తయితే మండలంలోని పలు గ్రామాలకు అనుసంధాన మార్గంగా మారనుంది. ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ. గ్రామాల అభివృద్ధి అంటే కేవలం మాటలకే పరిమితమవ్వకూడదు. అది ప్రజలకు కనిపించేలా, అనుభవపడేలా ఉండాలి. అందుకే ప్రతి గ్రామానికి అవసరమైన మౌలిక సదుపాయాల కోసం నిధులను సమకూర్చి, అభివృద్ధి పనులకు నాంది పలుకుతున్నాం సిఆర్ఆర్ నిధుల ద్వారా సీసీ రోడ్లు, డ్రైనేజీలు గ్రామాలకు శుభ్రత, రాకపోకల్లో సౌలభ్యాన్ని కలిగిస్తాయి. ఇక పోచారం నుంచి వడ్డేకోతపల్లి వరకు చేపట్టిన ప్రధాన రహదారి నిర్మాణం పూర్తయితే, రైతులకు, విద్యార్థులకు, వ్యాపారులకు పెద్ద ఊరట లభిస్తుంది.పాలకుర్తి నియోజకవర్గాన్ని మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే నా ధ్యేయం, అని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు గ్రామస్తులు, పాల్గొన్నారు. అభివృద్ధి పనులకు శంకుస్థాపన కావడం పట్ల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలిపారు.

## ఇందిరా పార్క్ ధర్నాకు బయలుదేరిన నాయి బ్రాహ్మణులు

**రామన్నపేట, జూన్ 17 :**



తెలంగాణ నాయి బ్రాహ్మణుల ఉచిత కరెంట్ పెండింగ్ బిల్లులు వెంటనే ప్రభుత్వం చెల్లించాలని కోరుతూ మంగళ వారం జరిగే ఇందిరాపార్క్ ధర్నా కు రామన్నపేట నాయి బ్రాహ్మణులు బయలుదేరి వెళ్ళారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు రాపర్తి గణేష్ మాట్లాడుతూ ప్రభుత్వం ఉచిత కరెంటు బిల్లులు వెంటనే విడుదల చేయాలని, ఉచిత విద్యుత్ పథకం ఎల్ టి -2 కేటగిరి నుండి ఎల్ టి- 4 కేటగిరిగా మార్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దోమలపల్లి అంజయ్య, వేముల మల్లేశం, జంపాల రాము, రాపర్తి రవి, రాచకొండ రాజేష్ కుమార్, దడకోజు నాగరాజు, రాచమల్ల శ్రీకాంత్ ఉన్నారు.